# R.R.B.

PREVIOUS PAPER

# Assistant Loco Pilot

## PATNA 2012

## Based on Memory

www.eenadupratibha.net

**1.** ‘A’ ‘B’ల చివర్ల మధ్య ఓమ్ మీటర్‌ను అనుసంధానం చేస్తే, వచ్చే రీడింగ్ ఎలా ఉంటుంది?




1) 2Ω
2) 3Ω
3) 4Ω
4) 6Ω

**2.** ఒక ఆదర్శ ఓల్ట్ మీటర్‌ను ‘A’ ‘B’ల చివర్లకు అనుసంధానం చేస్తే, వచ్చే రీడింగ్ ఎలా ఉంటుంది?




1) 64 ఓల్ట్ 2) 75.6 ఓల్ట్
3) 48 ఓల్ట్ 4) 12 ఓల్ట్

**3.** కిర్‌చాఫ్ ఓల్టేజ్ నియమం దేనికి సంబంధించింది?

1) ఐ.ఆర్. డ్రాప్ 2) బ్యాటరీ ఇఎంఎఫ్ 3) జంక్షన్ ఓల్టేజ్ 4) 1, 2

**4.** ‘A’ ‘B’ల కొసల మధ్య ఉండే థెవ్‌నిన్ నిరోధం-




1) 6Ω
2) 3Ω
3) 9Ω
4) 2Ω

**5.** R-C శ్రేణీ వలయం (series circuit)లో R = 5Ω, C = 100μF అయితే, కాల స్థిరాంకం ఎంత?

1) 20μs 2) $5 \times 10^{-4}$
3) 0.005s 4) 500s

**6.** పక్క చిత్రంలో కరెంట్ 1 అనేది $\frac{2}{3}$ Aకి సమానం.
ఘటం అంతర్నిరోధాన్ని విస్మరిస్తే R విలువ-



1) 3.75Ω 2) 10Ω 3) 15Ω 4) 19.5Ω

**7.** ఒక్కొక్కటీ 4Ω ఉన్న మూడు నిరోధకాలను త్రిభుజాకారంలో అనుసంధానం చేస్తే, రెండు కొసల మధ్య నిరోధం-

1) 2Ω 2) $\frac{8}{3}\Omega$ 3) 6Ω 4) 12Ω

**8.** చిన్న పరిమాణంలో ఉండి, అధిక సామర్థ్యం ఉన్న కండెన్సర్లలో దేంతో చేసిన విద్యుత్ రెసిస్టర్లను ఉపయోగిస్తున్నారు?

1) కాగితం 2) రబ్బరు 3) సిరామిక్ 4) ఫైబర్

**9.** ప్రేరిత ఇ.ఎం.ఎఫ్., కరెంటు నిరంతరం వాటి ఉత్పాదనల కారకాన్ని వ్యతిరేకిస్తూ ఉంటాయని చెప్పే నియమం-

1) మాక్స్‌వెల్ నియమం 2) ఫారడే నియమం

3) లెనీ నియమం 4) ఫ్లెమింగ్ నియమం

**10.** స్వచ్ఛమైన నిరోధక వలయానికి దేంతో సమానమైన పవర్ కారకం ఉంటుంది?

1) సున్న 2) ఒకటి 3) తిరోగమన 4) పురోగమన (leading)

**11.** మోటార్ కంట్రోలర్‌కు సంబంధించిన సరళీకృత రూపం

1) డ్రమ్ స్విచ్ 2) అయస్కాంత స్విచ్ 3) రిలే 4) టాగుల్ స్విచ్

**12.** 400 హెర్ట్జ్ ట్రాన్స్‌ఫార్మర్‌ను 50 హెర్ట్జ్‌లో ఉపయోగించినప్పుడు దాని kVA రేటింగ్-

1) $\frac{1}{8}$ వరకు తగ్గిపోతుంది 2) 8 రెట్లు పెరుగుతుంది

3) మారకుండా ఉంటుంది 4) సెకండరీ మీది భారం నిర్ధారిస్తుంది

**13.** 0.9 పవర్ కారకం దగ్గర ఒక ట్రాన్స్‌ఫార్మర్ సంపూర్ణ రేటింగ్ 90 kW అయితే, దాని కిలోవాట్ ఆంపియర్ రేటింగ్-

1) 81 2) 100 3) 90 4) 120

**14.** పక్క బోలు చిత్రంలో చూపినట్లుగా (hollow) గోళానికీ, దాని లోపలి P బిందువు దగ్గర పాయింట్ ద్రవ్యరాశికీ మధ్య బలం?




1) ఆకర్షకంగా, స్థిరంగా ఉంటుంది

2) ఆకర్షకంగా ఉంటుంది. కేంద్రం C పరంగా చూస్తే బిందువు (పాయింట్) ఉన్న స్థితి మీద ఆధారపడి ఉంటుంది

3) సున్నాగా ఉంటుంది

4) వికర్షణీయంగా, స్థిరంగా ఉంటుంది

**15.** 0° సెం.లో ఉన్న 540 గ్రాముల మంచును 80° సెం.లో ఉన్న 540 గ్రా. నీటితో కలిపారు. ఈ మిశ్రమం అంతిమ ఉష్ణోగ్రత సెం.లలో-

1) 0° 2) 40° 3) 80° 4) 25°

**16.** మొదట్లో 17° సెం.లో ఉన్న ఏక పరమాణుక వాయువును అకస్మాత్తుగా దాని అసలు ఘన పరిమాణంలో ఎనిమిదో వంతుకు సంపీడితం చేస్తే, దాని ఉష్ణోగ్రత-

1) 887 K 2) 36.25 K 3) 2320 K 4) 1160 K

**17.** కింది వలయ చిత్రంలో సెకండరీ ఓల్టేజ్ విలువ-




1) 8
2) 4
3) 32
4) 16

**18.** జెర్మేనియం (Ge) జంక్షన్ డయోడ్ టర్న్ ఆఫ్ ఓల్టేజ్-

1) 0.7 2) 0.3 3) 1.0 4) 0.1

**19.** కింది చిత్రంలో సినోసయిడల్ ఉత్పాదక ధనాత్మక అర్ధవక్రం $V_o$ గరిష్ఠ విలువ-




1) 2 2) 0 3) –20 4) $20\sqrt{2}$

**20.** సిలికాన్, జెర్మేనియం అర్ధవాహకాలు-

1) టెట్రావాలెంట్ 2) మోనోవాలెంట్ 3) ట్రైవాలెంట్ 4) పెంటావాలెంట్

**21.** హైడ్రోజన్ బంధం ఎందులో కనిపిస్తుంది?

1) HF 2) $H_2O$ 3) $C_6H_6$ 4) $CH_3COOH$

**22.** 'ఎలక్ట్రాన్' అనేది-

1) $\alpha$ కణం 2) $\beta$ కణం 3) H+ అయాన్ 4) పాజిషన్

**23.** (i + j), (j + k) సదిశల మధ్య కోణం-

1) 30° 2) 45° 3) 60° 4) 90°

**24.** ఉత్క్రమ దిశలో వంగి ఉన్న (reverse biased) p-n- జంక్షన్‌లో-

1) పలుచని విలుప్తస్తరం ఉంటుంది 2) సంపూర్ణ ఛిద్రప్రవాహం ఉంటుంది
3) సంపూర్ణ ఎలక్ట్రాన్ ప్రవాహం ఉంటుంది 4) దాదాపుగా సున్నా ప్రవాహం ఉంటుంది

**25.** గాలిలో ఒక వస్తువు బరువు 100 N. అది 100 సిసి నీటిని తొలగిస్తే, నీటిలో దాని బరువు ఎంత ఉంటుంది?

1) 2 KW 2) 5 W 3) 200 W 4) 1 KW

**26.** 100 N ఘర్షణ నిరోధానికి ఎదురుగా ఒక కారు 20 $ms^{-1}$ స్థిర వేగంతో పోతోంది. అది ఉపయోగించే శక్తి-

1) 2 KW 2) 5 KW 3) 200 W 4) 1 KW

**27.** విద్యుత్ సరఫరాలో జెన్నెడ్ డయోడ్‌ను ఉపయోగించినప్పుడు అది దేన్ని స్థిరంగా ఉంచుతుంది?

1) ఉత్పత్తి ఓల్టేజ్ 2) ఉత్పాదక ఓల్టేజ్

3) భార నిరోధానికి సాపేక్షంగా ఉత్పత్తి కరెంటు 4) సరఫరా కరెంటు

**28.** స్థానభ్రంశాన్ని $x = 2t^2 + 2t + 5$గా ఇవ్వడమైంది. t = సెకండ్లలో త్వరణం-

1) $4\ m/sec^2$ 2) $8\ m/sec^2$ 3) $10\ m/sec^2$ 4) $15\ m/sec^2$

**29.** 600 కి.గ్రా. బరువున్న ఎలివేటర్‌ను $4.9\ m/sec^2$ త్వరణంతో కేబుల్ లాగుతూ ఉంది. కేబుల్‌కు ఉన్న తన్యత-

1) 6000 N 2) 600 N 3) 900 N 4) 9000 N

**30.** చర్య, ప్రతిచర్య అనేవి-

1) విభిన్న వస్తువుల మీద పనిచేస్తాయి 2) సమానమైన పరిమాణంలో ఉంటాయి

3) వ్యతిరేక దిశలో పనిచేస్తాయి 4) అన్నీ వాస్తవాలే

**31.** ఒక పడవ నిలకడగా ఉన్న నీటిలో గంటకు 5 కి.మీ. వెళ్లింది. సాధ్యమైనంత తక్కువ దూరం ద్వారా ఆ పడవ 15 నిముషాల్లో 1 కి.మీ. వెడల్పున్న నదిని దాటింది. గంటకు ప్రవాహ వేగం ఎంత?

1) 1 కి.మీ. 2) 3 కి.మీ. 3) 4 కి.మీ. 4) 6 కి.మీ.

**32.** శీతల దేశాల్లో చలికాలంలో రేడియేటర్లలో నీటితో పాటు ఇథైలీన్ గ్లైకాల్‌ను కలుపుతారు. దీనివల్ల ఏర్పడే ప్రభావం ఏమిటి?

1) మరిగే స్థానాన్ని తగ్గించడం 2) స్నిగ్ధతను తగ్గించడం

3) విశిష్టోష్ణాన్ని తగ్గించడం 4) ఘనీభవన స్థానాన్ని తగ్గించడం

**33.** వేగం V, O లలో గోడను ఢీ కొన్న ద్రవ్యరాశి వస్తువు, అదే వేగంతో తిరిగి వస్తుంది. ద్రవ్యవేగంలో మార్పు-

1) 2MY 2) O 3) MX 4) MY

**34.** ధ్వనివేగం ఎందులో గరిష్ఠ స్థాయిలో ఉంటుంది?

1) నీరు 2) గాలి 3) పాదరసం 4) ఇనుము

**35.** పట్టకం ద్వారా ప్రసరించినప్పుడు, అత్యంత విచలనం పొందిన కాంతి వర్ణం-

1) ఆకుపచ్చ 2) ఎరుపు 3) పసుపు పచ్చ 4) నీలలోహితం

**36.** సెకండరీ ఇంధనానికి ఉదాహరణ-

1) వాటర్ గ్యాస్ 2) సహజ వాయువు 3) పెట్రోలియం 4) బొగ్గు

## జవాబులు

1-2; 2-3; 3-4; 4-4; 5-2; 6-3; 7-2; 8-3; 9-3; 10-2; 11-2; 12-1; 13-1; 14-2; 15-1; 16-4; 17-4; 18-2; 19-4; 20-1; 21-2; 22-2; 23-3; 24-4; 25-4; 26-1; 27-3; 28-1; 29-4; 30-4; 31-2; 32-4; 33-1; 34-3; 35-4; 36-4.

www.eenadupratibha.net